# E-workshop on Export Control

September 22, 2020

# ఎగుమతి నియంత్రణపై ఈ-వర్క్‌షాప్

సెప్టెంబర్ 22, 2020

ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ సహకారంతో విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ సెప్టెంబర్ 18, 2020న ఎగుమతి నియంత్రణలపై ఈ-వర్క్‌షాప్‌ను నిర్వహించింది. సున్నితమైన, ద్వంద్వ వినియోగ ఉత్పత్తులు మరియు సాంకేతికత ఎగుమతుల కోసం నియంత్రణల గురించి అవగాహన పెంచడమే దీని ప్రధాన ఉద్దేశం. సుమారు 70 పరిశ్రమలు మరియు సంస్థలు పాల్గొన్న ఈ వర్క్‌షాప్‌లో విదేశీ వ్యవహారాల శాఖ, విదేశీ వాణిజ్య డైరెక్టరేట్ జనరల్, రక్షణ మంత్రిత్వ శాఖ, కేంద్రీయ పరోక్ష పన్నులు & కస్టమ్స్ బోర్డు, మరియు అనుభవజ్ఞులైన పరిశ్రమ ప్రతినిధులు ప్రసంగించారు.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో భారత్ ఆర్థికాభివృద్ధి మరియు అనుసంధానం అదేవిధంగా విదేశీ పెట్టుబడి మరియు సాంకేతికత అనుసంధానాలు, జాతీయ భద్రతతో ముడిపడిన అంశాలు, అంతర్జాతీయ వ్యాప్తి నిరోధక (నాన్-ప్రొలిఫరేషన్) బాధ్యతలు మరియు ప్రభుత్వ ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాలైన 'మేక్ ఇన్ ఇండియా', 'మేక్ ఫర్ వరల్డ్' ఇంకా 'ఆత్మ నిర్భర్ భారత్' విషయంలో ఎగుమతి నియంత్రణ వ్యవస్థల ప్రాముఖ్యత అలాగే ప్రయోజనాలను ఈ వర్క్‌షాప్‌లో తెలియజేశారు. చట్టాలు, నియంత్రణలు, విధానాలు, అమలు యంత్రాంగాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా నాన్-ప్రొలిఫరేషన్‌కు సంబంధించి భారత్‌కు ఉన్న శ్రేష్టమైన గుర్తింపును కాపాడుకోవడానికి కట్టుదిట్టమైన ఎగుమతి నియంత్రణ వ్యవస్థకు చేదోడుగా పరిశ్రమ అవగాహన మరియు అనుగుణ్యత యొక్క ప్రాధాన్యతలను ఈ వర్క్‌షాప్ సందర్భంగా నిర్వహించిన చర్చలు, ప్రజెంటేషన్లలో వివరించారు.

ప్రపంచ ప్రమాణాలకు అనుగుణంగా ఒక అత్యుత్తమమైన జాతీయ ఎగుమతి నియంత్రణ వ్యవస్థ రూపకల్పన దిశగా భారత ప్రభుత్వం చేస్తున్న పరిశ్రమకు అవగాహన పెంచే ప్రయత్నాల్లో భాగంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించడం జరిగింది.

**న్యూఢిల్లీ**
**సెప్టెంబర్ 18, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.